www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# పేద ప్రజలకు న్యాయం చేకూర్చుటలో తెలుగుదేశం పార్టీ మంచి గుర్తింపు పొందింది

**- చేనేత ప్రముఖులు టిడిపి నాయకులు,సశీధా రాఘవ**





**ధర్మవరం,మే27.అక్షర టైమ్స్:** పేద ప్రజలకు న్యాయం చేకూర్చటలో తెలుగుదేశం పార్టీ ప్రజల వద్ద మంచి గుర్తింపు పొందడం జరిగిందని చేనేత ప్రముఖులు, టిడిపి నాయకులు సశీధా రాఘవ, టిడిపి ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య తెలిపారు. నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా, మహానాడు కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటిసారి హైబ్రిడ్ విధానంలో పట్టణములో ఐదు క్లస్టర్లలో మహానాడు కార్యక్రమాన్ని పండుగలాగా జరుపుకున్నారు. తొలుత పార్టీ జెండాని ఆవిష్కరించి, ఎన్టీఆర్ పరిటాల రవీంద్ర చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రసంగాన్ని డిజిటల్ స్క్రీన్ ల ద్వారా వీక్షించడం జరిగిందన్నారు. ఈ మహానాడు కార్యక్రమాన్ని సాయంత్రం వరకు కొనసాగించడం జరిగిందని తెలిపారు. వర్చువల్ కార్యక్రమం ద్వారా మంచి స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నారని వారు తెలిపారు. నేడు రాష్ట్రంలో పలు జిల్లాలలో పరిశ్రమలు రావడానికి వీరి ఇరువురు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నికలు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు వారి కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగూర్ హుస్సేన్, ,నాగూర్ ఉమర్ (స్టాలిన్) టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐదేళ్లలో మా కార్యకర్త భుజం కండువా కూడా కదిలించలేకపోయారు

**- తెలుగుదేశం పార్టీ బలం ఏంటో 2024లో చూపించారు**
**- మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**
**- నియోజకవర్గ వ్యాప్తంగా 12క్లస్టర్లలో ఘనంగా మహానాడు**
**- 7చోట్ల స్వయంగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత**
**- రాప్తాడులో కార్యక్రమానికి హాజరైన జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి**
**- మహిళలకు 33శాతం రిజర్వేషన్ చేస్తామన్న ప్రకటనపై ఎమ్మెల్యే సునీత హర్షం**





**అనంతపురం,మే27.అక్షర టైమ్స్:** గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో కేసులు పెట్టినా, బెదిరించినా, దౌర్జన్యాలు చేసినా.. మా కార్యకర్త భుజం మీద ఉన్న జెండా కూడా కదిలించలేకపోయారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 12క్లస్టర్ల పరిధిలో మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. 7చోట్ల ఎమ్మెల్యే సునీత స్వయంగా పాల్గొని.. కార్యకర్తలు, నాయకుల్లో స్ఫూర్తి నింపారు. ముందుగా ఆత్మకూరు మండల కేంద్రంలోని క్లస్టర్-1 లో జరిగిన కార్యక్రమంలో ఆమె నియోజకవర్గ పరిశీలకురాలు పద్మలతా రెడ్డి గారితో కలిసి పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా పార్టీ కార్యాలయానికి వెళ్లి.. అక్కడ మహానాడును ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు తల్లికి గీతలాపన నిర్వహించిన అనంతరం చనిపోయిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నివాళి అర్పించారు. అనంతరం పాపంపేటలోని క్లస్టర్-4, సిండికేట్ నగర్ లోని క్లస్టర్-3, రాప్తాడులోని క్లస్టర్-6, చెన్నేకొత్తపల్లిలోని క్లస్టర్-11, తగరకుంటలోని క్లస్టర్ల-09, కనగానపల్లిలోని క్లస్టర్-10 పరిధిలోని క్లస్టర్లలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అన్ని చోట్ల ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. రాప్తాడులో జరిగిన కార్యక్రమంలో జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీతను ఘనంగా సత్కరించి.. ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ మహానాడు గతంలో ఒక ప్రాంతంలో జరగడం వలన చాలా మంది వెళ్లలేకపోయేవారన్నారు. కానీ ఇప్పుడు పొదుపు చర్యల్లో భాగంగా టెక్నాలజీ సాయంతో అన్ని చోట్ల మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని క్లస్టర్లలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. ఈ మహానాడు కచ్చితంగా గిన్నిస్ బుక్ లో స్థానం దక్కించుకుంటుందని అన్నారు. మహానాడు ఎప్పుడు జరిగినా వర్షం కురవడం శుభసూచకమని.. మనకు ప్రజల ఆశీర్వాదాలే కాకుండా దేవుని ఆశీస్సులు కూడా ఉన్నాయన్నారు. గత ఐదేళ్లలో కార్యకర్తలతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కేసులు పెట్టి బెదిరించినా ఎవరూ తగ్గకుండా పని చేశారన్నారు. పరిటాల రవిని ఆ రోజు రాజకీయాల్లోకి తెచ్చింది.. ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిని చేసింది ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ఈ రోజు నుంచి నేటి వరకు మేము టీడీపీ జెండా వీడలేదన్నారు. రవి మరణం తర్వాత నాకు అప్పట్లో ధైర్యం లేకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు వెన్ను తట్టి ప్రోత్సహించారన్నారు. నన్ను ఎమ్మెల్యేని చేసి మంత్రి పదవి ఇచ్చిన నాయకుడు చంద్రబాబు అని ఆయన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. నాలుగు సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని.. వారికి ఏ కష్టం వచ్చినా పరిటాల కుటుంబం అండగా ఉంటుందన్నారు. మహానాడు సందర్భంగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహిళల పక్షాన టీడీపీ ఎప్పటికీ ఉంటుందని చెప్పడానికి ఇదే నిదర్శనమని.. మహిళా లోకం ఎప్పటికీ టీడీపీతోనే ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# త్యాగానికి ప్రతీక.. బక్రీద్

**- పండుగ శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత**



**అనంతపురం,మే27.అక్షర టైమ్స్:** బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం బక్రీద్ నేపథ్యంలో ముస్లిం సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు. బక్రీద్ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందని అనంత తెలిపారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యను వదిలి, కన్నకొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహనీయుడి త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొంటూ ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

# డిజిటల్ మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**అనంతపురం,మే27.అక్షర టైమ్స్:** అనంతపురం నగరంలోని శ్రీశ్రీశ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి గుడిలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పటికప్పుడు కార్మికులు, కర్షకుల సంక్షేమం కోసం పనిచేసిన పార్టీ అని తెలిపారు. కార్మికుల సమస్యలపై పోరాడుతూ వారికి అండగా నిలిచిన పార్టీ టిడిపి మాత్రమేనని అన్నారు. అలాగే డిజిటల్ మహానాడు కార్యక్రమం ద్వారా పార్టీ భవిష్యత్ కార్యాచరణ, అభివృద్ధి కార్యక్రమాలు కార్యకర్తలకు చేరువ అవుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, నాయకురాలు పద్మ గౌరీ, డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న, టిడిపి నాయకులు మంజు , నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దాడితోటలో గోడ కూలి 5గొర్రెలు మృతి



**తాడిమర్రి,మే27.అక్షర టైమ్స్:** తాడిమర్రి మండలంలోని దాడితోట గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షం ఈదుర గాలులకు కుళ్లాయప్ప కు చెందిన షెడ్డు గోడలు కూలి 5 గొర్రెలు మృతిచెందయి, మరో 5 గొర్రెలకు కాళ్ళు వీరిగాయి. అలాగే ఆ షెడ్డు కు ఆనుకుని ఉన్నసి శివయ్య కు చెందిన షెడ్డు కూలి 1.30 లక్షలు విలువ చేసే ఈంనైనా గేదె కాళ్ళు విరిగాయి.రోజంతా అడవులు తిరిగి మేకలతో జీవనోపాది పొందే మేకలు చనిపోవడం తో కుళ్లాయప్ప కుటుంబం బోరున విలపించడం. శివయ్య కు చెందిన ఏనుము కు కాళ్లు విరగడం చాలా బాధగా ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు

# నిడిగల్లు,నార్సింపల్లిలో వేసవి దిక్కులు ఏపిఏఐఎంఎస్,ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**తాడిమర్రి,మే27.అక్షర టైమ్స్:** తాడిమర్రి మండలంలోని నార్సంపల్లి నిడిగల్లు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి పిఎండిఎస్ ఏ వన్ గ్రేడ్ సాగు పద్ధతులను పర్యవేక్షించి ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రైతు సేవా కేంద్రం సిబ్బందికి సాంకేతిక సలహాలు ఇవ్వడమైనది, వేసవిలో చదురుమదురుగా కురుస్తున్న ఈ వర్షాలకు రైతులు వారి వారి పొలాల్లో వాలుకు అడ్డంగా వేసవి దిక్కులు చేసుకోవాలని తెలియజేయడమైనది వేసవి దిక్కులు చేయడం వలన గత పంట కాలంలో కలిగిన చీడపీడలు తెగుళ్ల బాపతో అవశేషాలు భూమిలో నుండి ఎండకు గురై నిర్వీర్యం కావడం చేత వచ్చే పంట కాలంలో తెగుళ్లు చెడ్డ పీడల తాకిడి తక్కువ అవుతుందని తెలియజేస్తూ సాధ్యమైనంత వరకు రైతు సోదరులు వేసవి దిక్కులు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఏ పీ ఏ ఐ ఎం ఎస్ రైతు యాప్ ను రైతుల మొబైల్ ఫోన్లో నందు యుద్ధ ప్రాతిపదిగిన డౌన్లోడ్ చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయవలసిందిగా ఆదేశించడమైనది గ్రామంలో ప్రతి రైతు మొబైల్ లో ఏపీఎఐఎంఎస్ రైతు యాప్ డౌన్లోడ్ చేసి రిజిస్ట్రేషన్ విధిగా చేయాలని తెలియజేశారు, మండల కేంద్రంలో జీలుగు విత్తనాలు రైతులకు 50% రాతి తోటి అందుబాటులో ఉంచబడినవి కావున కావలసిన రైతులు పూర్తి ధర రూపాయలు 160 అయితే అందులో 50 శాతం రాయితీ పోను కేజీకి 80 రూపాయలు ధర చెల్లించి రైతులు వారి పాస్ పుస్తకము మరియు ఆధార్ కార్డు ని మండల కేంద్రంలో రైతు సేవ కేంద్రం వద్ద నమోదు చేసుకొని పొందవలసిందిగా కోరడమైనది జీలుగు విత్తనములు వేసుకోవడం వలన నేలకు పోషక విలువలు పెరిగి అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. మండలంలోని 10 రైతు సేవా కేంద్రాల పరిధిలో కౌలు హక్కు చట్టం ద్వారా కౌలు హక్కు పత్రాలని రైతులకు వెంటనే జారీ చేయాలని తెలియజేయడమైనది. అదేవిధంగా ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో కనీసం 50 పాడిపంటల మాసపత్రికలు రైతులకు చందా రూపంలో చేయించి ప్రభుత్వం వారి ఈ పాడిపంటల పుస్తకంలో వ్యవసాయము వ్యవసాయ అనుబంధ శాఖల సాంకేతిక సమాచారం సమగ్రంగా ప్రతి నెల రైతులకు చేరువలో ఉంటుందన్న ఉద్దేశంతో పాడిపంటల మాసిక పత్రికను నెలకు రూపాయలు 25 సంవత్సరమునకు 300 రూపాయలు చందా చెల్లించి రైతులు పాడిపంటలు పుస్తకాన్ని పొందవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం అధికారిని రుక్మిణి మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రామాంజనేయులు నారాయణప్ప శకుంతల రాధిక మొదలుకు వారు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ చిత్రపటాన్ని పూల మాలలు వేస్తున్న మండల తెదేపా నాయకులు

**ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్వాగతం పలికిన నాయకులు**





**గాండ్లపెంట,మే27.అక్షర టైమ్స్:** మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ బుధవారం మహానాడు కార్యక్రమంలో అధిక సంఖ్యలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలతో పసుపు పసుపు వర్ణం ఉట్టిపడింది ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని కార్యకర్తలతో నూతన ఉత్సవం నింపారు మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో తెదేపా జెండా ఆవిష్కరణ చేసి ప్రదర్శనగా కార్యక్రమానికి వచ్చారు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నినాదాలు చేశారు అనంతరం మహానాడు కార్యక్రమానికి స్క్రీన్ లో ప్రదర్శించారు మండలంలోని 14 పంచాయతీలకు చెందిన నాయకులు కార్యకర్తలు హాజరై జయప్రదం చేశారు

# పట్టణంలోని వార్డు సచివాలయంలో చోరీ కేసు ఛేదన నిందితుడి అరెస్టు

**- ల్యాప్‌టాప్,ట్యాబ్ స్వాధీనం : వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్**




**ధర్మవరం,మే27.అక్షర టైమ్స్:** పట్టణంలోని వన్ టౌన్ పోలీసులు శివా నగర్లో గల ఐదవ వార్డ్ సచివాలయంలో ఇటీవల జరిగిన చోరీ కేసును వేగవంతంగా ఛేదించారు.వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ అంకిత సురాన, డీఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి కేసు విచారణ చేపట్టడం జరిగిందన్నారు. మే 24వ తేదీ రాత్రి ధర్మవరం పట్టణంలోని 5వ వార్డు సచివాలయంలోకి గుర్తుతెలియని వ్యక్తి చొరబడి ఒక ల్యాప్‌టాప్, ఒక ట్యాబ్‌ను అపహరించడంతో పాటు కార్యాలయంలోని ఫైళ్లకు నిప్పంటించి ధ్వంసం చేసిన ఘటన చోటుచేసుకుంది అని తెలిపారు.ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు , గూఢచారి సమాచారంతో దర్యాప్తు కొనసాగించి, పట్టణంలోనీ ఎర్రగుంట సర్కిల్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు.నిందితుడు పట్టణములోని శివానగర్లో విద్యాసాగర్ రెడ్డి అనే 19 సంవత్సరాల వయసుగల యువకుడు తాను చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరిగిందన్నారు.అతని వద్ద నుండి సచివాలయానికి చెందిన ఒక ల్యాప్‌టాప్ , ఒక ట్యాబ్‌ను స్వాధీనం చేసుకుందామన్నారు.నేరానికి దారితీసిన పరిస్థితులు నిందితుడు కొంతకాలంగా జులాయిగా తిరుగుతూ చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది అని తెలిపారు. సచివాలయంలో డబ్బులు ఉంటాయని భావించి, సచివాలయం గేటు దూకి, అక్కడ ఉన్న ఐరన్ పైపు సహాయంతో తలుపు పగులగొట్టి లోపలికి ప్రవేశించాడు అని తెలిపారు.అనంతరం ల్యాప్‌టాప్, ట్యాబ్‌ను అపహరించి ఇంటికి తీసుకెళ్లాడు.తరువాత పోలీసులకు వేలిముద్రలు దొరకకుండా చేయాలనే ఉద్దేశంతో, తన వాహనం నుండి పెట్రోల్ తీసుకుని రాత్రి సుమారు 2 గంటల సమయంలో మళ్లీ సచివాలయానికి వచ్చి, తాను తాకిన ప్రాంతాల్లో పెట్రోల్ చల్లి నిప్పంటించినట్లు విచారణలో వెల్లడైంది అని తెలిపారు.కేసు ఛేదనలో పుట్టపర్తి సబ్ డివిజన్ డీఎస్పీ, ధర్మవరం టౌన్ సీఐ, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిందితుడిని అరెస్టు చేసామన్నారు.

## తాడిమర్రిలో వేడుకగా మహానాడు - భారీ ర్యాలీ




**తాడిమర్రి,మే27.అక్షర టైమ్స్:** జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ నినాదలు చెస్తూ వందలాది మంది దేశం కార్య కర్తలు వెంట రాగ పరిటాల శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. తాడిమర్రి లో బుధవారం జరిగిన మహానాడు కు అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మండలటీడీపీ కన్వీనరు కూచి రాము.టిఎన్. టి. యూ. సి. జిల్లా ఉపాధ్యక్షులు ముంటి మడుగు హర్ష, పలువురు కార్యకర్తలు నాయకులు స్వాగతం పలికారు.అంబేద్కర్ విగ్రహం నికి పూలమాల వేసిన అనంతరం తాడిమర్రి మెయిన్ బజారు మీదుగా బాలాజీ సినిమా హాల్ కు వారు చేరుకొన్నారు. అక్కడ తెలుగు దేశం జండా ఎగురు వేశారు, అనతీతరం జరిగిన సమావేశం లో శ్రీరామ్ మాట్లాడుతూ మహానాడు ప్రత్యేకతను కార్యకర్తలకు వివరించారు. పలు గ్రామాల్లో నుంచి వందలాదిమంది తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు,

## ప్లాస్టిక్ కవర్లు పై మరో ఉక్కు పాదం వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి




**గుంతకల్,మే27.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** గుంతకల్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి ఆదేశాల మేరకు పాత బస్టాండ్ నందు గల ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణానికి ఎంతో ముప్పు ఉందని ఎవరైనా ప్లాస్టిక్ కవర్లను వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హెచ్చరించారు బుధవారం పట్టణంలోని పలు కోడి మాంసం విక్రయ కేంద్రాల వద్ద ఆయన తనిఖీలను చేశారు కొక్కొర కోకో కోడి మాంస కేంద్రం వద్ద జలీల్ కోడి మాంసం కేంద్రం వద్ద మామాజీ బట్టల దుకాణం వద్ద తనిఖీలునిర్వహించారు50 కేజీల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు 3000 రూపాయలు అపరాధ రుసుమును వసూలు చేశారు అలాగే పలు చికెన్ మాంసం దుకాణంలో పరిశీలించి దుకాణం యజమానులకు ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వాడితే వారికి ఫైన్ విధిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ నూతన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మీనుగ ఓబులేసు ఏకగ్రీవ ఎన్నిక

- ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గూనిపల్లి నాగరాజు






**కళ్యాణదుర్గం,మే27.అక్షర టైమ్స్:** ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మీనుగా ఓబులేసు ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కళ్యాణదుర్గం ఎమ్మార్పీఎస్ ఆఫీస్ నందు తాలూకా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ.ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బండారు కుళ్లాయప్ప, జిల్లా ఉపాధ్యక్షులు గూబనపల్లి నాగరాజు హాజరై, వారి సమక్షంలో సమక్షంలో నూతన కమిటీని సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అక్షరం, అభివృద్ధి, ఆత్మగౌరవం అనే నినాదంతో ఎమ్మార్పీఎస్ చేయబోయే భవిష్యత్ కార్యక్రమంలో భాగస్వాములు అవుతూ,జాతి ప్రజలను చైతన్య పరుస్తూ, జాతి ప్రజలను ముందుకు తీసుకెళ్తూ ఆత్మగౌరవంతో ప్రతి ఒక్కరు బతికే విధంగా చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అభివృద్ధి దిశగా జాతి నడిపించే కార్యక్రమంలో అందులో ప్రతి ఒక్కరు బాగా సామిలై ఉద్యమాన్ని ఉధృతం చేసి ముందుకు తీసుకు వెళ్ళాలి.ఓబులేసు తో పాటు వికలాంగుల జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశులు, మండల నాయకులుగా దుర్గన్న, హనుమంత రాయుడు,రాజు, జగదీశ్, ఉమాపతి, జయమ్మ, గెంజమ్మ, నాగమణి ఈ కార్యక్రమంలో తాలూకా కమిటీ నాయకులు జిల్లా యువజన అధ్యక్షుడు కుర్లగుండ వన్నూరు స్వామి, మారుతి, సాకేహరి, డాబ రమేష్, బాబు, రామలింగ, మద్దెల చెరువు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.ం

## మహిళల ప్రగతికే చంద్రబాబు విజన్

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి



**బుక్కరాయసముద్రం,మే27.అక్షర టైమ్స్:** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఏఆర్ కళ్యాణమండపం నందు క్లస్టర్ -5 పరిధిలో మొదటి రోజు మహానాడు వర్చువల్ మీటింగ్ లో హాజరుఅయిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశోక్ కుమార్, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ , సింగల్ విండో అధ్యక్షులు కేశన్న , టీడీపీ నాయకులు యస్ నారాయణస్వామి , మాజీ ఎంపీపీ ఎస్.కె వెంకటేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శైలజ,మండల అధికార ప్రతినిధి ఓబుళపతి,క్లస్టర్ -5 చిత్తంబిరి, బాబాయ్య, హరి పటేల్ భూసి,సన్న మల్లికార్జున, ఓబన్న,పెద్ద బాబాయ్య, టీడీపీ మహిళ నాయకురాలు రంగమ్మ, ఎక్స్ ఎంపీటీసీ రాజేశ్వరి, రాజేశ్వరి, మన్నెరి కొండమ్మా, చామండి,వెంకటేష్, వన్నూరుప్ప,రామచంద్ర రెడ్డి, రామచంద్ర రెడ్డి, గోగుల నాగేష్, శివారెడ్డి, కేశవరెడ్డి, రామకృష్ణ రెడ్డి,గంపన్న, వాసుదేవ రెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంకల్లో పూడిక తీద్దాం చెరువుల్లో నీటిని నింపుదాం

- పెద్దవడుగూరు పరిధిలోని పందులవాగు వంకలో వేగవంతంగా ఫీడర్ చానెల్ పూడికతీత పనులు

- రూ.30 లక్షలతో 3 కిలోమీటర్ల మేర చేపట్టిన ఫీడర్ చానెల్ పూడికతీత పనులు




**పెద్దవడుగూరు,మే27.అక్షర టైమ్స్:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జలధార - జలహారతి కార్యక్రమాన్ని అనంతపురం జిల్లాలో ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత నెల 6వ తేదీన యాడికి మండలంలో జలధార - జలహారతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా.. అదే స్ఫూర్తితో జిల్లాలో జలధార జలహారతి పనులను వేగవంతంగా చేపడుతున్నారు. ఇందులోభాగంగా పెద్దవడుగూరు మండలంలోని పెద్దవడుగూరు గ్రామ పరిధిలోని పందులవాగు వంకలో వేగవంతంగా ఫీడర్ చానెల్ పూడికతీత పనులు చేపడుతున్నారు. రూ.30 లక్షలతో 3 కిలోమీటర్ల మేర ఫీడర్ చానెల్ పూడికతీత పనులు చేపట్టడం జరుగుతోంది. వంకల్లో పూడిక తీసే పనులను చేపట్టడం వల్ల చెరువుల్లో నీటిని నింపేందుకు అవకాశం ఏర్పడుతోంది జలధార - జలహారతి పనులను 100 రోజుల ప్రణాళికతో చేపడుతుండగా, పెద్దవడుగూరు గ్రామ పరిధిలో ఉన్న పందులవాగు వంక వర్షపు నీటిని సరఫరా చేసే ఫీడర్ చానెల్ పూడికతీత పనులు విస్తృతంగా చేపట్టడం జరుగుతోంది. ఈ ఫీడర్ చానెల్ పూడిక తీయటం వల్ల నీటి సంరక్షణలో భాగంగా వర్షపు నీరు వృధా కాకుండా చెరువులు/కుంటలు తక్కువ సమయములోనే పూర్తి స్థాయిలో నిండేందుకు, కాలువలో పేరుకు పోయిన మట్టి మరియు ఇతర వ్యర్థాలను తొలగించటం వల్ల నీటి ప్రవాహ సామర్థ్యం పెంపొందించుట మరియు భూగర్భ జలాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఉపాధి హామీ శ్రామికులు కూడా వలస పోకుండా విరివిగా పనులు చేసుకునేందుకు వీలు కలుగుతోంది.జలధార - జలహారతి క్రింద చేపట్టిన ఫీడర్ చానెల్ పూడిక తీయటం వల్ల కలిగే ముఖ్య ఉపయోగాలు ఫీడర్ చానెల్ పూడిక తీయటం వల్ల సాగు నీటి వ్యవస్థకు ఎక్కువగా ప్రయోజనం కలుగుతుంది. కాలువలో పేరుకు పోయిన మట్టి మరియు ఇతర వ్యర్థాలను తొలగించటం వల్ల నీటి ప్రవాహ సామర్థ్యం పెరుగుతుంది. పూడిక తీయటం వల్ల వర్షపు నీరు వృధా కాకుండా చెరువులు/కుంటలు తక్కువ సమయములోనే పూర్తి స్థాయిలో నిండుతాయి.వర్షా కాలములో నీరు పొంగి పొరలి పంట పొలాలను మునకతో వరదకు సారవంతమైన మట్టి కొట్టుకొనిపోకుండా మరియు, నేలలు కోతకు గురికాకుండా ఉంటాయి. కాలువలలో నీరు నిల్వ ఉండే సామర్థ్యము పెరగటం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. తదనుగుణంగా బోరుబావులకు మరియు బావులకు మేలు జరుగుతుంది రైతులు పూడిక మట్టిని పొలాలకు తరలించుకుంటే సారవంతమైన మట్టిగా ఉపయోగపడుతుంది. నీరు నిలువ ఉండటం మరియు తేమ శాతం అధికంగా ఉండటం వల్ల గట్ల వెంబడి చెట్లు, మొక్కలు మరియు గడ్డి పెరగటానికి ఎంతో దోహదపడతాయి. గడ్డి పెరగటం వల్ల పశువులకు పశు మేతగా చాలా ఉపయోగాకరముపెద్దవడుగూరు గ్రామ పరిధిలోని పందులవాగు వంకలో వేగవంతంగా ఫీడర్ చానెల్ పూడికతీత పనులు చేపడుతున్నామని డ్వామా గుంతకల్లు డివిజన్ సహాయ పథక సంచాలకులు జి.ఆయేషా తెలిపారు. ఈ పనికి 3 కిలోమీటర్ల పరిధిలో పూడిక తీయాలని అంచనాలు తయారు చేయటం జరిగిందన్నారు. 30 లక్షల రూపాయలు అంచనాతో ఈ పనులు చేపడుతున్నాము. ఈ పనికి ప్రస్తుతం 70 మంది ఉపాధి కార్మికులు హాజరయ్యారు జలధార - జలహారతి కార్యక్రమం కింద తాము ఈ వారం ఫీడర్ చానెల్ పూడిక తేసే పనులను చేపట్టడం జరుగుతోందని పెద్దవడుగూరు మండలము సాంకేతిక సహాయకుడు చంద్రా నాయక్ తెలిపారు. గత 13 సంవత్సరాల నుంచి ఈ పందులవాగు వంకను పూడిక తీయలేదు, ఈ వంక మొత్తం 3 కిలోమీటర్ల పడవున ఉంటుంది. దీని మొత్తానికి అంచానా తయారు చేసుకోవటం జరిగింది. ఈ పని ఇంకా మొదటి వారము చేస్తున్నాము. మొదటగా 1 కిలోమీటర్ మేర పని చేపడుతున్నాము. దీనికి సుమారు రూ.1000000/- వరకు ఉపాధి కార్మికులకు కూలీల రూపములో ఖర్చు చేయవచ్చు. ఈ పని వల్ల రైతులకు పశు వులకు, దీని పరిధిలో ఉన్న అన్ని కుంటలు మరియు చెరువులకు చాలా ఉపయోగము ఉంటుంది. ఈ పని చేయటము వల్ల పెద్దవడుగూరులో ఉన్న ఉపాధి కార్మికులందరికి ఉపాధి పని కల్పించవచ్చు.జలధార జల హారతి క్రింద ఈ పని చేపట్టటం జరుగుతున్నదని పెద్దవడుగూరు గ్రామం ఉపాధి శ్రామికుడు ఆదినారాయణ తెలిపారు. మాకు స్వగ్రామంలోనే కూలీ పని దొరుకుతోందని, ఈ పని చేయటం వల్ల పశువులకు నీరు ఎంతగానోఉపయోగపడుతుందన్నారు. ఈ పని చేయటం వల్ల మాకు రోజుకు కూలి రూ.300 లభిస్తున్నదని తెలిపారు.ఈ పని చేయటం వల్ల మాకు రోజుకు కూలి రూ.300 లభిస్తున్నదని, ఇక్కడ పూడిక తీయటం వల్ల రైతులకు, ఇక్కడ ఉన్న బోరు బావులకు చాలా ఉపయోగమని పెద్దవడుగూరు గ్రామం ఉపాధి శ్రామికురాలు తెలిపారు.

# సురేందన్న ఆధ్వర్యంలో పసుపు జెండా రెపరెపల మధ్య అట్టహాసంగా మహానాడు ప్రారంభం

- శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు






**కళ్యాణదుర్గం,మే27.అక్షర టైమ్స్:** కళ్యాణదుర్గం పట్టణంలోని సిరి సమావేశ మందిరం పసుపు వర్ణంతో కళకళలాడింది. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్. టీ. రామ రావు విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. తెలుగు తల్లి గీతంతో మహానాడు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. "తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలే ప్రజలకు భరోసా" అని పేర్కొంటూ కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహానాడు వేదిక వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీగా సందడి నెలకొంది. పసుపు జెండాలు రెపరెపలాడగా నినాదాలతో ప్రాంగణం మారుమోగింది. కంబదూరులో యుగపురుషుడికి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే,తెలుగు తమ్ముళ్లు అత్యంత ప్రతిష్టాత్మకమైన పసుపు సైనికుల పండుగ మహానాడు కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలో క్లస్టర్ ల స్థాయిలో నిర్వహిస్తున్న వర్చువల్ మహానాడుకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొన టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలుకగా, అక్కడే టీడీపీ వ్యవస్థపకుడు ఎన్టీఆర్ కి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి అక్కడి నుంచి బైక్ ర్యాలీ ద్వారా మహానాడు ప్రాంగనానికి విచ్చేసి తెలుగుదేశం జెండా ఎగురవేసి, నట సార్వభౌముడికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ నాయకులు ఈసందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ దేశ ప్రధాని సహకారంతో మన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని, మన నూతిమడుగుకు దగ్గర్లోని తిమ్మసముద్రం ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి యువతి యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించా బోతున్నామని, మన తెలుగుదేశం పార్టీకి యువ నాయకుడు, దేశంలో అత్యంత శక్తిమంతమైన నాయకుడు సారధ్య బాధ్యతలు చేపట్టడంతో మరో నలభై ఏళ్ళు పార్టీకి డోకా లేదని, పవన్ కళ్యాణ్ తో కలిసి మరో పదహేను సంవత్సరాలు ప్రభుత్వంలో ఉంటామని అన్నారు, నూతిమడుగు బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపామని, తిమ్మసముద్రం వరకు రోడ్డు కూడా త్వరలోనే రాబోతున్నాయని, ఆసుపత్రి పూర్తయిందని త్వరలోనే ప్రారంభిస్తామని, కర్తనపర్తి రోడ్డు కూడా త్వరలో పూర్తి చేస్తామని, గురుకుల పాఠశాల కూడా ప్రయత్నాలు చేస్తున్నామని, ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు యువ నాయకుడు అండగా ఉన్నాడని తెలిపారు.నూతిమడుగు గ్రామంలో ఆగిపోయిన శ్రీ కృష్ణుడి ఆలయానికి తన వంతుగా ఒక లక్ష రూపాయలు తన స్వంత నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాలలో ఘనంగా నిర్వహించినారు ఐదు మండలాల మండల కన్వీనర్లు మహిళా నాయకురాలు మండల బూత్ త్ కన్వీనర్లు, మండల నాయకులు స్టోర్ డీలర్లు పార్టీకి ప్రాణం పోస్తున్న పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టాభి రామస్వామి ఆలయ కమిటీ చైర్మన్ దేవినేని అవినాష్ ధర్మతేజ పట్టణ అధ్యక్షుడు వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ రామకృష్ణ వైపి రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ విక్కీ గోవిందప్ప లక్ష్మీదేవి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఫణింద్ర రెహమాన్ తలారి సోము అచువల్లి తిప్పే స్వామి వెంకటేశులు టీ కే బి ఇస్మాయిల్, మునీర్ అన్వర్ భాష జిలాన్ రామన్న మహిళా నాయకురాలు అరుణమ్మ స్టోర్ డీలర్లు బూత్ కన్వీనర్లు మహిళ నాయకురాలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

### మహానాడులో టీడీపీ నేతల సందడి

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని రెండు క్లస్టర్ల పరిధిలో సిరి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వర్చువల్ మహానాడుకు టీడీపీ నాయకులు భారీగా హాజరయ్యారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాయలసీమ జోనల్ ఇంచార్జ్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, పార్టీ పరిశీలకుడు రామకృష్ణ, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ వైపీ రమేష్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకుడు చౌలం మల్లికార్జున, మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ల వెంకటేషులు, పట్టణ అధ్యక్షుడు మాదినేని మురళితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహానాడును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

# పసుపు కన్నుల పండుగగా డిజిటల్ మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ




**బుక్కరాయసముద్రం,మే27.అక్షర టైమ్స్:** మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా సమాజానికి శక్తిగా, అభివృద్ధికి పునాది శక్తిగా గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు నేడు జరిగిన మహానాడు కార్యక్రమంలో బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. మహానాడు వేదికగా మహిళా సాధికారతపై మాట్లాడిన ఆమె, మహిళల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. మహానేత ఎన్టీఆర్ ఆడబిడ్డల అభ్యున్నతికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్థాపనతో పాటు ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించి వారి గౌరవాన్ని పెంచారని గుర్తుచేశారు. అదే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పెంచి రాజకీయంగా మహిళలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని తెలిపారు. గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత కోసం డ్వాక్రా, సిఐఎఫ్ , స్త్రీనిధి, ఉన్నతి వంటి పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఈ పథకాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధిస్తూ కుటుంబ ఆర్థిక వ్యవస్థకు బలంగా నిలుస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించిన విజన్-2047లో మహిళల ప్రగతికి ప్రత్యేక స్థానం కల్పించారని, వన్ ఫ్యామిలీ - - వన్ ఎంటర్ప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా వారి విద్యాభ్యాసానికి ఆర్థిక సాయం అందిస్తూ మహిళలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నామని ఆమె తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేసిన ప్రతిపాదనలను బండారు శ్రావణి శ్రీ స్వాగతించారు. మహిళా బిల్లుతో సంబంధం లేకుండా రానున్న ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్న టీడీపీ సంకల్పం మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. మహిళలకు అవకాశాలు ఇవ్వడం మాత్రమే కాకుండా నాయకత్వ స్థాయికి తీసుకెళ్లడమే టీడీపీ లక్ష్యమని ఆమె తెలిపారు. మహిళల సంక్షేమం, విద్య, ఆర్థిక స్వావలంబన, రాజకీయ సాధికారతకు టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పష్టం చేశారు.

# ముదిగుబ్బలో టీడీపీ మిని మహానాడు జోష్

- బాలాజీ కళ్యాణ మండపం, మలకవేముల రాధాకృష్ణ స్కూల్‌లో నిర్వహించిన క్లస్టర్ 2, 3 సమావేశాలకు భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు
- పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకుల పిలుపు..
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు,యువత,కార్యకర్తలు





**ముదిగుబ్బ,మే27.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో క్లస్టర్ 2 మరియు 3 పరిధిలో మిని మహానాడు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. క్లస్టర్ 2 కార్యక్రమం ముదిగుబ్బలోని బాలాజీ కళ్యాణ మండపంలో నిర్వహించగా, క్లస్టర్ 3 కార్యక్రమం మలకవేములలోని రాధాకృష్ణ స్కూల్‌లో జరిగింది. ఈ కార్యక్రమాలకు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమ ప్రాంగణాలు పార్టీ జెండాలు, నినాదాలతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం పనిచేసే పార్టీ అని అన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు తుమ్మల మనోహర్, చౌదరి బాబు, చిన్నగాని నరసింహ యాదవ్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ మిని మహానాడు కార్యక్రమాల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, స్టోర్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళలు, యువత మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళా కార్యకర్తలు కూడా ఉత్సాహంగా హాజరై పార్టీకి తమ మద్దతును తెలియజేశారు. నాయకుల ప్రసంగాలను శ్రద్ధగా విన్న కార్యకర్తలు పార్టీ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం సందర్భంగా పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు, ప్రజా సమస్యలపై పోరాటాలు, రానున్న రాజకీయ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. మండలంలోని సమస్యల పరిష్కారానికి ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. మొత్తం మీద ముదిగుబ్బలోని బాలాజీ కళ్యాణ మండపం మరియు మలకవేముల రాధాకృష్ణ స్కూల్‌లో నిర్వహించిన క్లస్టర్ 2, 3 మిని మహానాడు కార్యక్రమాలు విజయవంతంగా సాగి పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# కొడవండ్లపల్లిలో ఘనంగా “మన ఊరు మన జెండా” కార్యక్రమం

బీజేపీ బలోపేతానికి నాయకులు శ్రమించాలి : ఎంపీపీ ఆదినారాయణ యాదవ్




**ధర్మవరం,మే27.అక్షర టైమ్స్:** ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలంలోని కొడవండ్లపల్లి గ్రామంలో “మన ఊరు -- మన జెండా” కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదిగుబ్బ మండల ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గ్రామంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ వీధుల్లో పార్టీ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తూ ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రధాని నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని అన్నారు. గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ బీజేపీ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మవరం శాసనసభ్యులు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో బీజేపీ పార్టీ రోజురోజుకూ బలపడుతోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగురుతుందని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త శాయశక్తులా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీ కమిటీలను బలోపేతం చేసి యువతను పెద్ద ఎత్తున పార్టీలోకి తీసుకురావాలని సూచించారు.

# అప్పుడు ప్రశంసలు.. ఇప్పుడు ఫిర్యాదులా.?

- అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల తీరుపై జర్నలిస్టుల ఆగ్రహం
- “భేష్” అన్న వారే ఇప్పుడు అవినీతి అంటున్నారంటూ విమర్శలు
- వ్యక్తిగత కక్షలతో సీనియర్ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారు




**పుట్టపర్తి,మే27.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లాలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరు వ్యవహారం వివాదాస్పదంగా మారింది. గతంలో జిల్లా పౌరసంబంధాల శాఖ (డీపీఆర్వో) అధికారులు, సిబ్బంది ఎంతో కష్టపడి అర్హులైన జర్నలిస్టులకు సకాలంలో అక్రిడిటేషన్లు మంజూరు చేశారని ప్రశంసలు కురిపించిన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులలో కొందరు, ఇప్పుడు అదే కార్యాలయంపై అవినీతి, అక్రమాలు జరిగాయని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.గత సోమవారం స్పందన కార్యక్రమంలో కొందరు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి, కమిటీ తిరస్కరించిన కొందరికి డీపీఆర్వో కార్యాలయ సిబ్బంది అక్రమంగా అక్రిడిటేషన్లు జారీ చేశారని ఆరోపించారు. అనర్హులకు అక్రిడిటేషన్లు ఇచ్చారని, దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అయితే ఇదే కమిటీ సభ్యులు సుమారు ఆరు నెలల క్రితం అక్రిడిటేషన్ల మంజూరులో డీపీఆర్వో కార్యాలయం పారదర్శకంగా పనిచేసిందంటూ జిల్లా కలెక్టర్ సమక్షంలో అధికారులను సన్మానించడం ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది. “అప్పుడు అధికారులను పొగిడారు..ఇప్పుడు అక్రమాలు జరిగాయని చెబుతున్నారు.అసలు నిజం ఏది?” అంటూ పలువురు జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు.

**కొత్త కమిటీ సభ్యుడిపై ఆరోపణలు**

జర్నలిజంలోకి ఇటీవల వచ్చిన ఓ వ్యక్తి అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా వ్యవహరిస్తూ, తాను జర్నలిస్టుల సంఘ నాయకుడినంటూ హడావుడి చేస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనకు వ్యతిరేకంగా ఉన్న సాటి జర్నలిస్టులపై వ్యక్తిగత కక్షతో ఫిర్యాదులు చేస్తూ, వారి అక్రిడిటేషన్లు రాకుండా అడ్డుకుంటున్నాడని పలువురు మండిపడుతున్నారు.జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న కొందరు సీనియర్ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్లు మంజూరు కాకపోవడానికి ఇదే కారణమని వాదనలు వినిపిస్తున్నాయి. కమిటీలోని మిగతా సీనియర్ సభ్యులు మాత్రం అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ చిన్నా పెద్దా తేడా లేకుండా అక్రిడిటేషన్లు ఇవ్వాలని సూచించినప్పటికీ, కొందరి వైఖరి వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని సమాచారం.

**జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి**

అక్రిడిటేషన్ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని, వ్యక్తిగత అభిప్రాయాలు, కక్షలు ప్రభావం చూపుతున్నాయని జర్నలిస్టుల వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అర్హత ప్రమాణాల ప్రకారం అందరికీ సమాన న్యాయం జరగాలని, కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు.మరోవైపు డీపీఆర్వో కార్యాలయంపై వచ్చిన ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని పలువురు జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆసిఫ్ అచ్చాహై..

- వై ఎస్ జగన్ ఆప్యాయత పలకరింపు
- అధినేతను కలిసిన మైనార్టీ నాయకులు ఆసిఫ్



**అనంతపురం,మే27.అక్షర టైమ్స్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మైనార్టీ విభాగం నాయకుడు అనంతపురం నగర ఉపాధ్యక్షుడు ఆసిఫ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో పలువురు నేతలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసిఫ్‌ను వైఎస్ జగన్ ఎంతో ఆప్యాయంగా “ఆసిఫ్ అచ్చా హై..” అంటూ పలకరించారు. మైనార్టీల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసారు. వైఎస్ జగన్‌ను కలిసిన అనంతరం మైనార్టీ నాయకుడు ఆసిఫ్ మీడియాతో మాట్లాడారు. తమపై ఎల్లప్పుడూ ప్రత్యేక అభిమానాన్ని చూపే అధినేత వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీల హక్కుల కోసం, వైఎస్సార్‌సీపీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో మరింత గట్టిగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆసిఫ్ పునరుద్ఘాటించారు. జగనన్న చూపిన ఆప్యాయత తమలో మరింత ఉత్సాహాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా మహానాడు కార్యక్రమం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు






**అమడగూరు,మే27.అక్షర టైమ్స్:** మండల కేంద్రంలో స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపంలో, నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో భాగంగా నిన్నటి దినం అనగా బుధవారం,తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మండల కన్వీనర్ ,గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి.మండల కన్వీనర్ గోపాల్ రెడ్డిమాట్లాడుతూ నందమూరి తారకరామారావు ఆనాడు కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి పార్టీని తీసుకు వచ్చారు పార్టీ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలకు ఆద్యం పోసిన ఘనత నందమూరి తారక రామారావు కి ఆస్తిలో ఆడబిడ్డకు సమాన హక్కు కల్పించారు మరియు మొట్టమొదటిసారిగా 35 రూపాయలు పెన్షన్ మరియు పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చిన ఘనత కూడా నందమూరి తారక రామారావు ఆనాడు రాయలసీమ ఎడారిగా మార కూడదని హంద్రీనీవా పథకానికి శ్రీకారం చుట్టి మొదలు పెట్టిన ఘనత నందమూరి తారకరామారావు దే అయితే ఈనాడు హంద్రీనీవా పథకాన్ని కొనసాగిస్తూ అనేక చెరువులకు నీళ్లు అందించి అనంతపురం జిల్లా పారిశ్రామిక కారిడార్ గా మార్చిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దే అని తెలియజేశారు అంతేకాకుండా రిజర్వేషన్లు తెచ్చి అణగారిన వర్గాలను రాజకీయంగా వెలుగులోకి తెచ్చింది తెలుగుదేశం పార్టీ అని ఇప్పటికే ఎప్పటికీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పసుపు కన్నుల పండుగగా డిజిటల్ మహానాడు కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్,మే27.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** గుంతకల్ పట్టణంలో మహానాడు కార్యక్రమాన్ని పురస్కరించుకొని గుంతకల్లు శాసనసభ్యులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి మొదటగా స్వర్గీయ మహానేత ఎన్టీ రామారావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అలాగే క్లస్టర్ 1కసాపురం గ్రామం నందు నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పాల్గొని అక్కడ నాయకులు కార్యకర్తలతో కలిసి డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని వీక్షించారు,అనంతరం గుంతకల్ పట్టణం క్లస్టర్ 2 వాసవి టాకీస్ నందు నాయకులు కార్యకర్తలతో కలిసి డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని వీక్షించారు అనంతరం క్లస్టర్ 5 నామాల సేటు కళ్యాణమండపం నందు హాజరై అనంతరం క్లస్టర్ నాగ సముద్రం గ్రామం నందు టిడిపి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని వీక్షించారు అనంతరం ఎమ్మెల్యే పసుపు మహానాడు కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించిన టిడిపి నాయకులు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మనూరు వెంకటేష్, తలారిమస్తానప్ప,పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు గుజిరి కాజా, సద్దాం హుస్సేన్,గుంతకల్లు నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొడవాండ్లపల్లిలో ఘనంగా “మన ఊరు మన జెండా” కార్యక్రమం

గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి నాయకుల పిలుపు



**ముదిగుబ్బ,మే27.అక్షర టైమ్స్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు, రాష్ట్ర వైద్య విద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ సూచనలతో, సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షులు జీఎం శేఖర్ స్వామి సహకారంతో ముదిగుబ్బ మండలం కొడవాండ్లపల్లి గ్రామంలో “మన ఊరు -- మన జెండా” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వెనుకబడిన వర్గాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వెనుకబడిన వర్గాల విభాగ ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్, సత్యసాయి జిల్లా వెనుకబడిన వర్గాల విభాగ అధ్యక్షులు గొట్లూరు అనిల్, యువజన విభాగ జిల్లా అధ్యక్షులు బిల్లు కుల్లాయప్ప హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని నాయకులు సూచించారు. ముదిగుబ్బ మండల వెనుకబడిన వర్గాల విభాగ అధ్యక్షులు వై చంద్రమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రేకె ప్రభాకర్, విద్యాసంస్థల నిర్వాహకులు లింగమయ్య, జనసేన మండల ఉపాధ్యక్షులు నరేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రసాద్, గంగాధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాగభూషణ, ఆది, చంద్ర, రఘు, రాముడు, ఉత్తప్ప, శ్రీకాంత్, పెద్ద రాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాలు ఆవిష్కరించి ప్రజలకు పార్టీ సిద్ధాంతాలను వివరించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో యువత, మహిళలు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొనడంతో కొడవాండ్లపల్లి గ్రామం సందడిగా మారింది.

# పామిడిలో పద్మని ఏకాదశిని ఘనంగా నిర్వహించారు



**పామిడి,మే27.అక్షర టైమ్స్:** స్థానిక పట్టణంలో దేశంలోనే ఏకైక దేవాలయంగా వెలిసిన శ్రీఅనంత,గజ,గరుడ, లక్ష్మీ నారాయణస్వామి దేవాలయంలో పద్మిని ఏకాదశిని భక్తులు నిష్ఠాగరిష్టులై భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మూడు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చు అధికమాసంలోని పద్మిని ఏకాదశి సందర్భంగా ప్రధాన పురోహితుడు విశ్వనాథశర్మ నేతృత్వంలో భక్తులు వేకువజామ నుండి విష్ణుసహస్రనామ పారాయణం గావించారు. స్తోత్ర పారాయణం, భగవద్గీత పఠనం, భజనలు చేశారు. తొలుత అభిషేకాలు,అర్చనలు, పూజలు నిర్వహించారు.అనంతరం మహా మంగళహారతి గావించి వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదలు అందించారు.

# ఎ పి డబ్ల్యూ జె ఎఫ్ పెనుకొండ డివిజన్ అధ్యక్షులుగా వై.పోతులయ్య

ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యులు




**పెనుకొండ/హిందూపురం,మే27.అక్షర టైమ్స్:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెనుకొండ డివిజన్ అధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు పెనుకొండ వార్త రిపోర్టర్ వై.పోతులయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, బుధవారం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని ఆఫీషియల్ క్లబ్ మీటింగ్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది, ఈ ఎన్నిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ న్యూస్ రేపటి రామాంజినేయులు, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు షఫీఉల్లా ఆధ్వర్యంలో జరిగింది, పెనుకొండ డివిజన్ ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు గా వార్త రిపోర్టర్ పోతులయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అదే విధంగా ఉపాధ్యక్షులు గా మధు, పరిగి హరి,ప్రధాన కార్యదర్శిగా ఐ న్యూస్ హరి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా క్రిస్టఫర్, కోశాధికారి గా ప్రజాశక్తి శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ గా గోపాల్,బాషా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నవీన్, జిల్లా సభ్యులు గా జాకీర్, ప్రకాష్ నియమితులు అయ్యారు, నూతన కార్యవర్గం కి ఐ న్యూస్ రేపటి రామాంజినేయులు, ప్రజాశక్తి జిల్లా స్టాపర్ షఫీఉల్లా పూల మాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తన బృందంతో శాలువాకప్పి, పూలమాలవేసి ఘనంగాసత్కరించి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ డివిజన్ పరిధిలోని ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యులు హాజరయ్యారు.

# గణపతి సచ్చిదానంద స్వామి 84వ జన్మదిన మహోత్సవం



**పామిడి,మే27.అక్షర టైమ్స్:** జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి పర్వదినమైన బుధవారం పామిడి పట్టణములోని శ్రీఅనఘా ఆత్రేయదత్త పాదుకాక్షేత్రం ఆశ్రమంలో పరమపూజ్యశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి 84వ జన్మదిన మహోత్సవంను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడింది.ఈసందర్భంగా శ్రీ గురుపాదుకలకు విశేష పంచామృత అభిషేకములు, పూజలు, అర్చనలు నిర్వహించగా, అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం ప్రత్యేకమైన శ్రీదత్త కాగడహారతి కార్యక్రమంను భక్తి ప్రపత్తులతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీగురుదత్త సేవాసమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజ్య గురుదేవుల దివ్యానుగ్రహాన్ని పొందారు.

# భారీ జన సందోహం మధ్య సత్య సాయి జిల్లా సాధకుడు పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- 2029 లో శ్రీధర్ అన్న ను మంత్రిగా చూడాలన్నదే
- మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఆకాంక్ష




**అమడగూరు,మే27.అక్షర టైమ్స్:** సత్య సాయి జిల్లా సాధకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతర శ్రామికుడు, పేదల పెన్నిధి, పుట్టపర్తి మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో భారీ జన సందోహం మధ్య అత్యంత వైభవంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలత బస్టాండ్ ప్రాంతంలో ఉన్న మహానేత వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం. మహానేత వైఎస్ఆర్ విగ్రహం ఎదుట భారీ కేక్ కట్ చేసి ఘనంగా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ 2029లో పుట్టపర్తి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మంత్రిగా చూడాలన్నదే మా ధ్యేయం మా ఆకాంక్ష అన్నారు. అనంతరం నాయకులు , కార్యకర్తలు ఒకరికొకరు స్వీట్లు పంచుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తనకంటి జయప్ప, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి శివశంకర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శేషురెడ్డి, జిల్లా డాక్టర్ల వైద్య విభాగం అధ్యక్షులు నక్కల రమేష్ బాబు, సర్పంచులు సురేందర్ రెడ్డి, ఆదినారాయణ, నరసింహులు, శంకర, ఎంపీటీసీలు సురేందర్ రెడ్డి, నారాయణ, వైయస్సార్ సిపి నాయకులు సూర్యనారాయణ రెడ్డి,లోకేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఎస్పాల్, ఉత్తప్ప, నాగరాజు, కాజా పేరా, తబ్రెజ్ , సిభక్తుల,నారాయణస్వామి, శివరాం, ప్రభాకర, మహిళా నాయకురాలు గంగులమ్మ, పాండురాజు, అన్సర్, నవీన్, ఫకీర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు